# ఒకే ఇంట్లో ముగ్గురికి కొలువులు

- పంచాయతీ కార్యదర్శిగా అక్క
- ఒక తమ్ముడికి జేఎల్ఎం.. మరో తమ్ముడికి కానిస్టేబుల్



ప్రభుత్వ కొలువులు సాధించిన అక్క ఇందిర, తమ్ముళ్లు శ్రీకాంత్, అనిల్

రాజాపేట, అక్టోబర్ 24 : ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఇంట్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావడమే గగనం. అలాంటిది ఓ ఇంట్లో ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఏకంగా ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేద కుటుంబంలో పుట్టిన తోబుట్టువుల్లో అక్క పంచాయతీ కార్యదర్శిగా, ఒక తమ్ముడు జేఎల్ఎంగా, మరో తమ్ముడు ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగాలు సాధించి కన్నవారి కండ్లల్లో ఆనందం నింపారు. రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన మామిడిగల్ల ప్రభాకర్, కిష్టమ్మ దంపతులకు కూతురు, ఇద్దరు కుమారులు. వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆ దిశగా ముగ్గుర్ని కష్టపడి చదివించారు. తల్లిదండ్రుల కలను సాకారం చేసేందుకు పిల్లలు కష్టపడి చదివి ప్రభుత్వ కొలువులు సాధించారు.

**పంచాయతీ కార్యదర్శిగా అక్క..**

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన ఉద్యోగాల నియామకాల్లో భాగంగా మామిడిగల్ల ఇందిర 2019లో పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సాధించింది. ఆలేరు మండలం తుర్కపల్లిగూడెం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నది. ఆమెను 2023లో ప్రభుత్వం గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శిగా రెగ్యులర్ చేసింది.

**జేఎల్ఎంగా శ్రీకాంత్..**

ప్రభుత్వ కొలువుల భర్తీలో భాగంగా మామిడిగల్ల శ్రీకాంత్ 2020లో జూనియర్ లైన్‌మెన్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. అతను భువనగిరి మండలం రాయగిరిలో విధులు నిర్వహిస్తున్నాడు.

**ఏఆర్ కానిస్టేబుల్‌గా అనిల్‌కుమార్**

ఇటీవల తెలంగాణ సర్కారు విడుదల చేసిన కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఫలితాల్లో మామిడిగల్ల అనిల్‌కుమార్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం స్వరాష్ట్రంలోనే సాధ్యమైందని, ప్రభుత్వం వివిధ నోటిఫికేషన్లు ఇవ్వడంతోనే తమ పిల్లలు కొలువులు సాధించగలిగారని వారి తండ్రి ప్రభాకర్ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెపల్లెనా ఎన్నికల ప్రచారం

- ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జాల గ్రామంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట, అక్టోబర్ 24 : ఆలేరు అభివృద్ధి ప్రదాత, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని జాల గ్రామంలో ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, నాయకులు ఠాకూర్ భీకంసింగ్, కొన్యాల పరమేశ్వర్‌రెడ్డి, దొబ్బల గణేశ్ పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు కోరుతూ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బక్క రాంప్రసాద్, వంగాల శ్రీశైలం, బండ పద్మాపర్వతాలు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శరవేగంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం

- రాఘవాపురంలో రూ.20 లక్షలతో చేపట్టిన పనులు



స్లాబ్ స్థాయిలో నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనం

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 24 : మండలంలోని రాఘవాపురంలో గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలోని గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతోపాటు రెండు గదులు మాత్రమే ఉండడంతో కొన్నేండ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. దాంతో కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరిన వెంటనే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారు.

**నిధుల మంజూరు హర్షణీయం**

పాత గ్రామపంచాయతీ భవనంలో రెండు గదులు మాత్రమే ఉండడంతో పాటు శిథిలావస్థకు చేరడంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని నిధులు విడుదల చేయాలని కోరాం. వెంటనే నిధులు మంజూరు చేయించడంతో భవన నిర్మాణం చేపట్టాం. నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్‌కు ధన్యవాదాలు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తికానున్నది.



-దొండ కమలమ్మారాంరెడ్డి, సర్పంచ్

## నేడు పోచంపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల పర్యటన

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 24 : పట్టణ కేంద్రంలో బుధవారం ఉదయం 6 గంటల నుంచి పలు వార్డుల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశంగౌడ్, సీత శ్రవణ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. 6 గంటలకు నారాయణగిరి, 7:30 గంటలకు మాధవ్‌నగర్, రాజీవ్‌నగర్, భద్రావతి కాలనీ, 8:30 గంటలకు సీతవాణి గూడెం, 9:30 గంటలకు 13వ వార్డు, 11 గంటలకు 12వ వార్డు, మధ్యాహ్నం 12:30 గంటలకు 7వ వార్డు, 1:30 నుంచి 2:30 గంటల వరకు భోజన విరామం, 2:30 గంటలకు 9వ వార్డు, 4 గంటలకు 10వ వార్డు, 5:30 గంటలకు 11వ వార్డు, 6:30 గంటలకు 5వ వార్డు, 7:30 గంటలకు 6వ వార్డులో పర్యటించనున్నట్లు వివరించారు. ఆయా కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.




నల్లగొండలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వెంకటరెడ్డి

# మునుగోడును సీపీఐకి కేటాయించాలి

- లేదంటే స్నేహపూర్వక పోటీకి సై
- ఏకగ్రీవ తీర్మానం చేసిన సీపీఐ జిల్లా కౌన్సిల్

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 23 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గాన్ని సీపీఐకే కేటాయించాలని, లేదంటే కాంగ్రెస్‌తో స్నేహపూర్వక పోటీకి సిద్ధమని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు సీపీఐ నల్లగొండ జిల్లా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సీపీఐ నల్లగొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి హాజరయ్యారు. ఇందులో ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు, పరిణామాలపై చర్చించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా బలమైన పార్టీ క్యాడర్, గతంలో నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన సీపీఐకి మునుగోడును కేటాయించాలని జిల్లా కౌన్సిల్ సభ్యులు కోరారు. లేకుంటే తమకు స్నేహపూర్వక పోటీకి అనుమతించాలని కోరుతూ రాష్ట్ర, జాతీయ కౌన్సిళ్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపాలని నిర్ణయించారు. జిల్లా కౌన్సిల్ సభ్యుల్లో మెజార్టీ సభ్యులు జిల్లాలో బలమైన ఉద్యమ చరిత్ర ఉన్న మునుగోడు స్థానాన్ని సీపీఐకి కేటాయించాలని డిమాండ్ చేశారు. 2018లో చివరి క్షణంలో సీపీఐకి కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ సీటు తీసుకున్నదని గుర్తు చేశారు. మళ్లీ పొత్తుల పేరుతో మరోసారి మునుగోడులో సీపీఐకి తీవ్ర అన్యాయం చేయడం తగదన్నారు. గతంలో కాంగ్రెస్‌కు ఇచ్చారు.. కాబట్టి ఈసారి సీపీఐకి సీటు కేటాయించాలన్నారు. లేదంటే స్నేహపూర్వక పోటీకి సిద్ధమని జిల్లా నేతలు స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



దాసిరెడ్డిగూడెంలో సమావేశమైన బీఆర్ఎస్ కార్యకర్తలు

# ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

-దాసిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

వలిగొండ, అక్టోబర్24 : మండలంలోని దాసిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ నాయకుడు కొమిరెల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీ నోముల మల్లేశ్, డేగల పాండరి, నరేశ్‌కుమార్, శ్రీ శైలం, మల్లారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## వలిగొండలో నగదు పట్టివేత

వలిగొండ, అక్టోబర్24 : వలిగొండ నుంచి భువనగిరి వైపు ద్విచక్ర వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.10,14,500 నగదును మంగళవారం స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును భువనగిరి ఎస్టీవీ అధికారులకు అప్పగించారు. ఎన్నికల నిబంధనల మేరకు సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తే ఆ డబ్బును సీజ్ చేయనున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లల్లో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, జీటీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338. NT-320528

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525 NTW-315286

**INDUSIND BANK COMMERCIAL VEHICLE FOR SALE**

1)MAHINDRA ALFA PLUS BSVI-2022 TS05UE 9293
2) APE XTRA LDX+PU DIESEL BSVI 2022 .TS29TB2427
Cell No.7337351819
D.No.797, 1ST FLOOR Bharath Reddy Complex, Main Road, Kodada, Suryapet (Dist.) 508206

**CHANGE OF NAME**

★I, MOHAMMED ILYAS MOHIUDDIN (Old Name), R/o. 18-1370, Ashok Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMAD ILYAS MOHIUDDIN (New Name), S/o. Mohammad Ghousuddin. NT-320759

★I, MOHAMMED GHOUSUDDIN (Old Name), R/o. 18-1370, Ashok Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMAD GHOUSUDDIN (New Name), S/o. Mohammad Ibraheem. NT-320759

★I, MOHAMMAD ABDUL KHADEER (Old Name), R/o. H.No. 18-1020, Santosh Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMED ABDUL KHADEER (New Name), S/o. Mohammed Abdul Sattar. NT-320759

★I, ASIFUNNISA BEGUM (Old Name), R/o. 18-1020, Santosh Nagar, Miryalaguda Town, Nalgonda Dist., TS. Changed My Name as MOHAMMED ASIFUNNISA BEGUM (New Name), W/o. Mohammed Abdul Khadeer. NT-320759

★I, TARANNUM (Old Name), R/o. 8-2-106/2, Darushafa Cly., Nalgonda town Dist., TS have Changed My Name as ASHWIDA TARANNUM (New Name), W/o. Mohammed Sayeeduddin. NT-320759

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.